RNI-TELTEL/2017/72695

# శుభ తెలంగాణ

14 డిసెంబర్ 2022

బుధవారం | మేడ్చల్

సంపుటి : 5, సంచిక :285

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## బంజారాలు, ఆదివాసీలను విడదీసేందుకు బీజేపీ కుట్ర



ఆదివాసీలను, బంజారాలను బీజేపీ విడదీసే కుట్ర చేస్తోందని మంత్రి సత్యవతి రాథోడ్ ఆరోపించారు. కేంద్ర మంత్రి అర్జున్ ముండా చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. గిరిజనులకు అన్యాయం చేసే వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. గిరిజనులకు రిజర్వేషన్లు కల్పించాలని కేసీఆర్ తీర్మానం చేసి కేంద్రానికి పంపినా.. ఆమోదం తెలపడం లేదని ఫైర్ అయ్యారు. గిరిజన బిల్లును ఆమోదం తెలిపి 9వ షెడ్యూల్ లో చేర్చి రాజ్యాంగ రక్షణ కల్పించాలని మంత్రి సత్యవతి కోరారు. పార్లమెంటు సాక్షిగా కేంద్ర ప్రభుత్వం గిరిజనులను మోసం చేసిందని

-మిగతా 2లో



## ఆట స్థలం కోసం చెరువును పూడ్చడం సరికాదు

హైదరాబాద్(శుభ తెలంగాణ): ఆట స్థలం కోసం చెరువును పూడ్చడం పట్ల మల్లాపూర్ మండలం వేంపల్లి గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో క్రీడా ప్రాంగణం కోసం ఎర్రకుంట చెరువును చదును చేయడం వల్ల 120 మత్సకారుల కుటుంబాలకు ఉపాధి పోతోందంటూ ఆందోళ చేశారు. తమకు మద్దతు ఇవ్వాలని వేంపల్లి మత్స్యకారుల సంఘం సభ్యులు కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని కలిశారు. వేంపల్లి గ్రామంలోని ఎర్రగుంట చెరువును క్రీడా మైదానం కోసం పూడ్చు తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. క్రీడా మైదానం పేరుతో తమ ఉపాధికి గండి కొడుతున్నారని.. గ్రామస్థులకు జీవనాధారమైన చేపల చెరువును పూడ్చకుండా

-మిగతా 2లో

## తెలంగాణలో బీఆర్ఎస్ బాధ్యతలు

# ఎవరికనేది సస్పెన్స్



హైదరాబాద్(శుభ తెలంగాణ): తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ బాధ్యతలు ఎవరికిస్తారు అన్నది సస్పెన్స్ అని ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యానించారు. తెలంగాణ సెంటిమెంట్ తో తాము అధికారంలోకి రాలేదన్నారు. BRSలో తెలంగాణ పేరు లేదు.. కానీ ప్రజల గుండెల్లో కేసీఆర్ ఉన్నారని పేర్కొన్నారు. ఆంధ్ర ప్రజల్ని తాము తిట్టలేదని.. కేవలం లీడర్లనే తిట్టామని మీడియాతో చిట్ చాట్ లో కవిత చెప్పారు. లిక్కర్ స్కాం విచారణ ఇంకా కోర్టు పరిధిలో ఉంది కాబట్టే ఏం మాట్లాడలేమన్నారు. సీఎం కేసీఆర్? పనితనం వల్లే తాము రెండుసార్లు అధికారంలోకి వచ్చామని కవిత అన్నారు.

**మమత ను అవమానిస్తే ప్రజలు ఫలితం చూపించారు**

బండి సంజయ్ నుంచి బీజేపీలోని ముఖ్య నాయకుల వరకు అందరూ మహిళలను అగౌరవ పరుస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. బెంగాల్ లో మమత ను అవమానిస్తే అక్కడి ప్రజలు ఎన్నికల్లో ఫలితం చూపించారని తెలిపారు. బతుకమ్మ గురించి అసహ్యంగా మాట్లాడటం బాధగా ఉందని, బతుకమ్మ బుర్జ్ ఖలీఫా పైకి ఊకెనే ఎక్కిందా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పెట్టంగనే బీజేపీ నేతలకు బ్రెయిన్ ఖరాబ్ అయ్యిందని కామెంట్ చేశారు. బీజేపీకి బీఆర్ఎస్ ఆల్టర్నేట్ అవుతుందన్నారు. బండి సంజయ్ ఆ పదవికి కళంకం తెస్తున్నారని.. బీజేపీ వాళ్లు తప్పులు చేసి గుడులకు పోతున్నారని.. తాము మాత్రం మంచి కోసం పోతమని చెప్పారు.

**నిర్మలా సీతారామన్ వీక్ రూపీ గురించి మాట్లాడి ఉండాల్సింది**

పార్లమెంటులో నిర్మలా సీతారామన్ వీక్ హిందీ గురించి మాట్లాడారని.. కానీ వీక్ రూపీ గురించి మాట్లాడితే బాగుండేదన్నారు ఎమ్మెల్సీ కవిత. అడిగిన వ్యక్తి గురించి మాట్లాడకుండా ప్రశ్నకు సమాధానం చెప్తే బాగుండేదన్నారు. తెలంగాణకు పసుపు బోర్డ్ రాకుండా చేసింది నిర్మలా సీతారామనే

-మిగతా 2లో

## నేడు బీఆర్ఎస్ జాతీయ కార్యాలయం ప్రారంభోత్సవం

- నేడు మధ్యాహ్నం 12.47 గంటలకు బీఆర్ఎస్ కార్యాలయానికి ప్రారంభోత్సవం
- జెండాను ఆవిష్కరించి, కార్యాలయాన్ని ప్రారంభించనున్న కేసీఆర్
- హాజరుకానున్న కర్ణాటక మాజీ సీఎం కుమారస్వామి




హైదరాబాద్(శుభ తెలంగాణ): : ఢిల్లీలోని సర్దాల్ పటేల్ మార్గ్ లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయాన్ని నేడు ప్రారంభి స్తున్నారు. రేపు మధ్యాహ్నం 12.47 గంటలకు బీఆర్ఎస్ అధ్యక్షుడు, తెలంగాణ ముఖ్యమంత్రి బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభించనున్నారు. తొలుత ఆయన పార్టీ జెండాను ఆవిష్కరిస్తారు. అనంతరం కార్యాలయాన్ని ప్రారంభించి, తన గదిలో కేసీఆర్ కూర్చుంటారు. మరోవైపు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవానికి కర్ణాటక మాజీ సీఎం కుమారస్వామి హాజరుకానున్నారు. ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేశ్ యాదవ్ కూడా హాజరయ్యే అవకాశం

-మిగతా 2లో

## వరల్డ్ నంబర్ 1 ధనవంతుడిగా బెర్నార్డ్ అర్నాల్ట్..

### 3వ ప్లేస్ లో అదానీ, 8వ ప్లేస్ లో అంబానీ



హైదరాబాద్(శుభ తెలంగాణ): 'ఫోర్బ్స్' అత్యంత ధనవంతుల జాబితాలో నెంబర్1 స్థానాన్ని అపర కుబేరుడు, ట్విట్టర్ అధినేత ఎలాన్ మస్క్ కోల్పోయారు. నెంబర్ 1 ధనవంతుడి స్థానాన్ని ఫ్రాన్స్ కు చెందిన లగ్జరీ ఉత్పత్తుల కంపెనీ LVMH కు సీఈవోగా వ్యవహరిస్తున్న బెర్నార్డ్ అర్నాల్ట్ కైవసం చేసుకున్నారు. దీంతో మస్క్ రెండో స్థానానికి పరిమితమయ్యారు. ఇక ఇండియాకు చెందిన వ్యాపార

-మిగతా 2లో

## మాండౌస్ తుఫాన్.. రైతులకు తీవ్ర ఇబ్బందులు



హైదరాబాద్(శుభ తెలంగాణ): మాండౌస్ తుఫాన్ ప్రభావంతో రాష్ట్రంలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లపై, కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం తడవకుండా కాపాడుకునేందుకు కష్టాలు పడుతున్నారు. కొనుగోళ్లు ఆలస్యం కావడం వల్లే ఇబ్బందులు వచ్చాయని అంటున్నారు.

**ధాన్యం కొనుగోలు ఆలస్యం**

ఉమ్మడి వరంగల్ జిల్లాలో అకాల వర్షం..చలిగాలులు..రైతన్నకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. వరంగల్, ములుగు, మహబూబా బాద్ జిల్లాల్లోని ఏజెన్సీలో వర్షాల ఎఫెక్ట్ ఎక్కువగా ఉంది. ధాన్యం కొనుగోలు ఆలస్యం కావడంతో రైతులకు కష్టాలు వచ్చాయి. కళ్లాల్లోని ధాన్యం కాపాడుకొనేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ములుగు జిల్లాలో 170 ధాన్యం కొనుగోలు కేంద్రాలున్నాయి. వీటిలో 103 సెంటర్లలో కొనుగోళ్లు జరుగుతున్నాయి. మిగతా 67 కేంద్రాలలో

-మిగతా 2లో

## గోవాలో నిందితుడు నవీన్ రెడ్డి అరెస్ట్

- వైశాలి కిడ్నాప్ కేసు నిందితుడు నవీన్ రెడ్డిని అరెస్ట్ చేసిన పోలీసులు
- ఈ నెల 9న వైశాలి ఇంటిపై దాడి
- వైశాలి ఇంటిని ధ్వంసం చేసి కిడ్నాప్ చేసిన నవీన్ రెడ్డి
- వైశాలిని కాపాడిన పోలీసులు
- నవీన్ రెడ్డి కోసం తీవ్ర గాలింపు
- గోవాలో పట్టుబడిన నవీన్



హైదరాబాద్(శుభ తెలంగాణ): రంగారెడ్డి జిల్లా మన్నెగూడలో ఇటీవల వైశాలి అనే యువతి కిడ్నాప్ ఉదంతం తీవ్ర కలకలం రేపడం తెలిసిందే. ఈ కేసులో ప్రధాన నిందితుడు నవీన్ రెడ్డిని ఆదిభట్ల పోలీసులు నేడు అదుపులోకి తీసుకున్నారు. నవీన్ రెడ్డిని గోవాలో అరెస్ట్ చేశారు. వైశాలి కిడ్నాప్ అనంతరం జరిగిన పరిణామాల నేపథ్యంలో నవీన్ రెడ్డి పరారీలో ఉన్నాడు. అతడిని

-మిగతా 2లో

## బెంగళూరు డ్రగ్స్ కేసులో రోహిత్ రెడ్డి పాత్ర ఉంది



హైదరాబాద్(శుభ తెలంగాణ): మొయినా బాద్ ఫాం హౌస్ కేసులో ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డిని తీసుకెళ్లి హడావు డిగా స్టేట్ మెంట్ రికార్డు చేయించారని బండి సంజయ్

-మిగతా 2లో

## రాజకీయ వ్యూహకర్త సునీల్ కనుగోలు కార్యాలయంలో పోలీసుల సోదాలు



హైదరాబాద్(శుభ తెలంగాణ): కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యూహకర్త సునీల్ కనుగోలు కార్యాలయంపై పోలీసులు రైడ్ చేశారు. మాదాపూర్ ఇనార్బిట్ మాల్ సమీ పంలోని సునీల్ కనుగోలు కార్యాలయంలో ఈ సోదాలు జరిగాయి. సీఎం కేసీఆర్ కు, రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్ట్ లు పెడుతున్నారనే ఆరోపణల నేపథ్యంలో ఈ రైడ్స్ జరిగిన ట్లు తెలుస్తోంది. సోదాల సందర్భంగా సునీల్ కార్యాలయంలోని సిబ్బంది సెల్ ఫోన్లను పోలీసులు స్విచ్చా ఫ్ చేయించారు. ఆఫీసులోని కంప్యూ టర్లు, ల్యాప్ టాప్ లు స్వాధీనం చేసుకున్నారు.

-మిగతా 2లో

## మన భూమిని ఆక్రమించుకునేందుకు

# చైనా యత్నించింది



- డిసెంబర్ 9న మన భూభాగంలోకి చైనా సైనికులు చొచ్చుకు వచ్చారన్న రాజ్ నాథ్
- వారి ప్రయత్నాలను మన సైనికులు తిప్పికొట్టారని వెల్లడి
- ఈ ఘటనలో ఇరు దేశాలకు చెందిన సైనికులు గాయపడ్డారన్న రక్షణ మంత్రి

హైదరాబాద్(శుభ తెలంగాణ): డిసెం బర్ 9న అరుణాచల్ ప్రదేశ్ లోని తవాంగ్ సెక్టార్ లో భారత భూభా గాన్ని ఆక్రమించుకునేం దుకు చైనా యత్నించిందని భారత రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ చెప్పారు. మన భూభాగంలోకి చొచ్చుకుని వచ్చేందుకు

-మిగతా 2లో

## షర్మిల పాదయాత్రకు గ్రీన్ సిగ్నల్..

- షర్మిల పాదయాత్రకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్
- పాదయాత్రలకు అనుమతిని ఎలా నిరాకరిస్తారని ప్రశ్నించిన హైకోర్టు
- తెలంగాణ ఏమైనా తాలిబాన్ రాజ్యమా? అని ప్రశ్న



హైదరాబాద్(శుభ తెలంగాణ): వైఎస్సార్టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పాదయాత్రకు తెలంగాణ హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిం ది. అయితే, పాదయాత్రకు గతంలో తా ము విధించిన షరతులు వర్తిస్తాయని తెలిపింది. ఆ షరతులను గుర్తుంచుకో వాలని సూచించింది. పాదయాత్రల కోసం రాజకీయ

-మిగతా 2లో

## సన్నిధానంలో అన్నదానం



**కోదాడ, :** సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని హుజూర్ నగర్ రోడ్డులో గల గాలి రమేష్ బ్రదర్స్ శ్రీనివాస్ నాయుడు స్వామి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నడుస్తోంది. మంగళవారం కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రెటరీ ఎస్. కృష్ణయ్య ధర్మపత్ని శ్రీదేవి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నవంబర్ తొమ్మిదో తారీఖున ప్రారంభించి, ఈ రోజుకి 35 రోజులుగా దిగ్విజయంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. జనవరి 15 వరకు ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని నిర్వాహకుడు గాలి శ్రీనివాస్ నాయుడు స్వామి తెలిపారు. సుమారు 400 మంది అయ్యప్ప స్వాములు, శివ స్వాములు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీతారాం సింగ్, గడ్డం సూర్యారెడ్డి, రవికుమార్, పట్టా నాగరాజు, రంగారావు, రియల్ ఎస్టేట్ మోహన్ రావు, పూజారి పవన్ కుమార్, ఆచార్యులు, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## తృటిలో తప్పిన ప్రాణాపాయం



**కోదాడ, :** కోదాడ పట్టణం ఆజాద్ నగర్ లో చిరుజల్లుల తో పాటు ఒక రెండంతస్తుల భవనంపై త్రిశూలం ఒకటి నిర్మించగా దానిపై పిడుగు పడింది. భవనానికి నిర్మించిన కంటె గోడ కూలి పక్కనే ఉన్న ఇంటిపై పడటంతో ప్రజలు ఉలిక్కిపడ్డారు. తృటిలో ప్రాణాపాయం తప్పడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి

**-ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**

**కోదాడ, :** అభాగ్యులకు అండగా.. ఆర్థిక భరోసాగా సీఎం సహాయ నిధి నిలుస్తోందని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోదాడ నియోజకవర్గానికి చెందిన 143 మందికి సీఎం సహాయ నిధి నుంచి మంజూరయిన రూ.39,55,000 చెక్కులను బాధితులకు ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. సీఎం సహాయ నిధి పేద ప్రజలకు వెలుగులు నింపుతుందని అన్నారు. ఆపదలో సీఎం సహాయ నిధి ఆపద్భాంధవునిగా అదుకుంటుందని ఆయన తెలిపారు. మానవతా దృక్పథంతో సీఎం కేసీఆర్ దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఆర్దిక సహాయాన్ని మంజూరు చేస్తున్నారని అన్నారు. వైద్య చికిత్స చేసుకోలేక ఆర్దిక ఇబ్బందులు పడుతున్న ఎన్నో కుటుంబాలకు ఈ ఫండ్ ఆసరాగా నిలుస్తుందని తెలిపారు. బాధితులు అవసరమైన సమయంలలో సీఎం రిలీఫ్ ఫండ్ ను సద్వినియోగపర్చుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు చింత కవిత రాధారెడ్డి, చుండూరు వెంకటేశ్వర్లు, యాతాకుల జ్యోతి మధుబాబు, ఎలక బిందు నరేందర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంపటి పద్మా మధుసూదన్, జెడ్పిటిసి బాణాల కవిత నాగరాజు, పట్టణ కౌన్సిలర్లు కల్లూరి పద్మజ, అపర్ణ వెంకట్, కందుల చంద్రశేఖర్, షేక్ మదర్, మామిడి రామారావు, డాక్టర్ బ్రహ్మం, చందర్రావు, షఫీ, చింతల్ నాగేశ్వరరావు, గుండెల సూర్యనారాయణ, మేధార లలిత, టౌన్ పార్టీ అధ్యక్షులు చందు నాగేశ్వరరావు, రోజా రమణి, మండల పార్టీ అధ్యక్షులు కొండా సైదయ్య, గింజుపల్లి రమేష్, కాసాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మన భూమిని ఆక్రమించుకునేందుకు చైనా యత్నించింది

-మొదటి పేజీ తరువాయి

చైనా సైన్యం ప్రయత్నిం చిందని... అయితే మన సైనికులు వారి ప్రయత్నాలను తిప్పికొట్టారని తెలిపారు. వాళ్లు వెనక్కి తిరిగి వెళ్లేలా చేశారని చెప్పారు. లోక్ సభలో ఆయన మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ విషయాన్ని దౌత్య మార్గాల ద్వారా చైనాతో చర్చించామని తెలిపారు. వారు చేసిన పనిపై అభ్యంతరం వ్యక్తం చేశామని చెప్పారు. మన సైనికులు మన సరిహద్దులను కాపాడేందుకు సర్వసన్నద్ధంగా ఉన్నారని రాజ్ నాథ్ తెలిపారు. ఎవరు ఎలాంటి ప్రయత్నం చేసినా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఈ స్టాండాఫ్ లో ఇరు దేశాలకు చెందిన కొందరు సైనికులు గాయపడ్డారని తెలిపారు. ఎవరూ కూడా తీవ్రంగా గాయపడటం కానీ, మృతి చెందడం కానీ జరగలేదనే విషయాన్ని సభాముఖంగా చెపుతున్నానని అన్నారు. భారత మిలిటరీ కమాండర్లు క్షణాల్లోనే ప్రతిస్పందించడంతో.... చైనా సైనికులు వారి ప్రాంతానికి వెనుదిరిగి పోయారని చెప్పారు. ఇండియా - చైనా స్టాండాఫ్ పై కేంద్ర ప్రభుత్వం స్పందించాలంటూ ఉదయం నుంచి పార్లమెంటు ఉభయసభల్లో విపక్షాలు పట్టుబట్టాయి. ఈ నేపథ్యంలో రాజ్ నాథ్ లోక్ సభలో పై వివరాలను వెల్లడించారు.

## బంజారాలు, ఆదివాసీలను విడదీసేందుకు బీజేపీ కుట్ర

-మొదటి పేజీ తరువాయి

మంత్రి వ్యాఖ్యానించారు. గిరిజనుల రిజర్వేషన్ల పెంపుపై 2015లో చెల్లప్ప కమిషన్ నివేదిక ఇస్తే.. 2016లో కేంద్రానికి తీర్మానం చేసి పంపామని తెలిపారు. అయితే కేసు సుప్రీంకోర్టు పరిధిలో ఉందని రిజర్వేషన్లు పెంచలేమని కేంద్ర మంత్రి అర్జున్ ముండా చెప్పడం దుర్మార్గమని మంత్రి ఫైర్ అయ్యారు. గిరిజనుల బతుకులతో బీజేపీ చెలగాటం ఆడుతుందంటూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై మంత్రి సత్యవతి మండిపడ్డారు.

# రాజకీయ వ్యూహకర్త సునీల్ కనుగోలు కార్యాలయంలో పోలీసుల సోదాలు

-మొదటి పేజీ తరువాయి

సునీల్ కనుగోలు టీమ్ గత కొంత కాలంగా కాంగ్రెస్ కోసం పని చేస్తున్న సంగతి తెలిసిందే.

**పోలీసులు ఏమన్నారు ?**

సునీల్ కనుగోలు కార్యాలయం కేంద్రంగా.. ఫేక్ సోషల్ మీడియా ప్రొఫైల్స్ తో రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా సోషల్? మీడియా పోస్టులు పెడుతున్నారని పోలీసులు ఆరోపించారు. తమ దగ్గర ఐదారు ఎఫ్ఐఆర్ లు ఉన్నాయని.. వాటి ఆధారంగా సోదాలకు వచ్చామని స్పష్టం చేశారు. సోదాలకు వచ్చేటప్పుడు ముందస్తు సమాచారం ఇవ్వాల్సిన అవసరం లేదని పోలీసులు తేల్చి చెప్పారు.

**ఏసీపీతో మల్లు రవి, షబ్బీర్ అలీ వాగ్వాదం..**

సోదాల సందర్భంగా సునీల్ కనుగోలు ఆఫీసులో ఉద్రిక్తత ఏర్పడింది. కాంగ్రెస్ సీనియర్ నేతలు మల్లు రవి, షబ్బీర్? అలీ, అనీల్ కుమార్ యాదవ్ లు కలిసి కార్యాలయంలోనే బైఠాయించి నిరసన తెలిపారు. ఏసీపీతో మల్లు రవి, షబ్బీర్ అలీ వాగ్వాదానికి దిగారు. పోలీసులు కార్యాలయ సిబ్బంది ఫోన్లు లాక్కొని ఒక గదిలో నిర్బంధించారని ఆరోపించారు. ఎలాంటి ఎఫ్ఐఆర్ లేకుండా సోదాలు ఎలా చేస్తారని పోలీసు అధికారులను నిలదీశారు. కాంగ్రెస్? పార్టీ లక్ష్యంగా టీఆర్ఎస్ ప్రభుత్వమే ఇదంతా చేయిస్తోందన్న మల్లు రవి మండిపడ్డారు. కనీసం ఎందుకు సోదాలు చేస్తున్నారు.. ఏ కేసులు ఉన్నాయి.. ఎవరు కేసులు పెట్టారనే విషయాన్ని కూడా పోలీసులు తమకు చెప్పడం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. మల్లు రవి, షబ్బీర్ అలీ, అనీల్ కుమార్ యాదవ్ నిరసన ఎంతకూ విరమించకపోవడంతో వారిని పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకున్నారు.

**స్పందించిన రేవంత్.. నిరసనలకు పిలుపు**

పోలీసుల తీరుకు నిరసనగా టీపీసీసీ చీఫ్? రేవంత్ రెడ్డి రేపు (బుధవారం) అన్ని మండల కేంద్రాల్లో నిరసనకు ? పిలుపునిచ్చారు. నిరసనల్లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మలు దగ్ధం చేయాలని కార్యకర్తలను కోరారు. కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల్లో టీఆర్?ఎస్? ప్రభుత్వం తలదూర్చితే ఊరుకోమని ఆయన హెచ్చరించారు.

**కాంగ్రెస్ పార్టీ 'టాస్క్ ఫోర్స్ 2024' గ్రూపులో సునీల్..**

రాజస్థాన్ లోని జోథ్ పూర్ లో జరిగిన పార్టీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను అమలు చేసేందుకు కాంగ్రెస్? పార్టీ 'టాస్క్ ఫోర్స్ 2024' గ్రూపును ఏర్పాటుచేసింది. ఇందులో సభ్యుడిగా రాజకీయ వ్యూహకర్త సునీల్ కనుగోలును నియమించింది. 'టాస్క్ ఫోర్స్ 2024' గ్రూపులో ప్రియాంకా గాంధీ, చిదంబరం, ముకుల్ వాస్నిక్, జైరాం రమేష్, కేసీ వేణుగోపాల్, అజయ్ మాకెన్, రణదీప్ సూర్జేవాలాతో పాటు సునీల్ కనుగోలు కూడా సభ్యులుగా ఉన్నారు. ఈ కమిటీకి చీఫ్ ఎవరూ ఉండరు. టాస్క్? ఫోర్స్ కు ప్రత్యేక చీఫ్ లేకుండా సభ్యులకు నిర్దిష్ట పనులను కేటాయించి, నిర్ణయాధికారాలు కూడా వారికే అప్పగిస్తారని కాంగ్రెస్? పార్టీ గతంలో వెల్లడించింది. దీన్నిబట్టి 'టాస్క్ ఫోర్స్ 2024' గ్రూపులో సునీల్ కనుగోలుకు కావాల్సినంత స్వేచ్ఛ లభించినట్లయింది. 2024 ఎన్నికలు లక్ష్యంగా కాంగ్రెస్? పార్టీ రాజకీయ వ్యూహాల రచన, కమ్యూనికేషన్, మీడియా వ్యవహారాలను ఈ గ్రూపు పర్యవేక్షిస్తుంది.

## వరల్డ్ నంబర్ 1 ధనవంతుడిగా బెర్నార్డ్ అర్నాల్ట్..

-మొదటి పేజీ తరువాయి

దిగ్గజం గౌతమ్? అదానీ 134.6 బిలియన్ డాలర్ల సంపదతో ఈ జాబితాలో మూడోస్థానంలో నిలిచారు. ఈకామర్స్ దిగ్గజం అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ 113.8 బిలియన్ డాలర్ల నికర సంపదతో నాలుగో స్థానం పొందారు. ఈ జాబితాలో రిలయన్స్ అధినేత ముకేశ్? అంబానీ 92.8 బిలియన్ డాలర్ల నికర సంపదతో 8వ స్థానంలో నిలిచారు.

మస్క్ నంబర్ 1 స్థానాన్ని ఎందుకు కోల్పోయాడంటే..

మస్క్ నంబర్ 1 స్థానాన్ని కోల్పోవడానికి పలు ముఖ్యమైన కారణాలు ఉన్నాయి. 44 బిలియన్ డాలర్లతో ట్విట్టర్ ను కొనుగోలు చేసే డీల్? ను మస్క్ కుదుర్చుకున్న సమయంలోనే.. అమెరికా ఫెడరల్ రిజర్వ్ కొన్ని కఠినమైన ఆర్థిక విధానాలను ప్రకటించింది. ఇది కూడా మస్క్? పాలిట ప్రతికూలంగా పరిణమించింది. అంతేకాదు ఈ డీల్? కోసం నిధులను సమకూర్చుకునేందుకు మస్క్? తన ఎలక్ట్రిక్? కార్ల కంపెనీ టెస్లాలోని కొన్ని షేర్లను అమ్ముకున్నారు. దీంతో 2022 సంవత్సరంలో ఇప్పటివరకు టెస్లా కంపెనీ షేరు విలువ దాదాపు 50 శాతానికిపైగా తగ్గిపోయింది. ఫలితంగా దాదాపు 168 బిలియన్ డాలర్ల మస్క్ సంపద ఆవిరైందని న్యూయార్క్? లోని బ్లూమ్ బర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ వెల్లడించింది.

**అంతకుముందు రెండేళ్ల పాటు..**

అంతకుముందు రెండేళ్ల పాటు అమెరికా స్టాక్? మార్కెట్లో టెస్లా కంపెనీ షేరు హవా కొనసాగింది. దీంతో రెండేళ్ల క్రితం ఒకానొక దశలో మస్క్ నికర సంపద విలువ దాదాపు 340 బిలియన్ డాలర్లకు చేరింది. కానీ బంగారు బాతు లాంటి టెస్లా కంపెనీ షేర్లను అమ్ముకోవాలని మస్క్? తీసుకున్న నిర్ణయం ఆయన సంపదను అమాంతం తగ్గించేసింది. దీంతో నికర సంపద విలువ కాస్తా 340 బిలియన్? డాలర్ల నుంచి 181.3 బిలియన్ డాలర్లకు డౌన్ అయిపోయింది. ఇక ఇదే వ్యవధిలో ఫ్రాన్స్ కు చెందిన లగ్జరీ ఉత్పత్తుల కంపెనీ LVMH కి సీఈవోగా వ్యవహరిస్తున్న బెర్నార్డ్ అర్నాల్ట్? సంపద విలువ 186.5 బిలియన్? డాలర్లు దాటింది. దీంతో ఫోర్బ్స్? అత్యంత ధనవంతుల జాబితాలో అర్నాల్ట్? కు మొదటి స్థానం దక్కింది.

## బెంగళూరు డ్రగ్స్ కేసులో రోహిత్ రెడ్డి పాత్ర ఉంది

-మొదటి పేజీ తరువాయి

ఆరోపించారు. బెంగళూరు డ్రగ్స్ కేసులో రోహిత్ రెడ్డి కూడా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. తనపై లీగల్ టీం దర్యాప్తు చేస్తున్న విషయం పైలట్‌కు తెల్వదని.. తెలిస్తే వాస్తవాలు చెప్పేస్తారని సీఎం కేసీఆర్ భయడ్డారని ఆయన వ్యాఖ్యానించారు. అందుకే ముందుగా పైలట్‌తో 164 సీఆర్పీసీ కింద జడ్జి ముందు వాంగ్మూలం ఇప్పించారని విమర్శించారు. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం పూడూరులో మీడియాతో చిట్‌చాట్ లో బండి సంజయ్ మాట్లాడారు. ఈసందర్భంగా 'బెంగళూరు డ్రగ్స్ కేస్' పై సంజయ్ సెన్సేషనల్ కామెంట్స్ చేశారు. బెంగళూరు, హైదరాబాద్ డ్రగ్స్ కేసులను రీఓపెన్ చేయిస్తున్నామని తెలిపారు. వాటిని రీఓపెన్ చేస్తే అసలు వాస్తవాలు బయటపడతా యన్నారు. వాటిలో టీఆర్ఎస్ ఎమ్మెల్యేల పాత్ర ఎంతవరకు ఉందో తెలిసిపోతుందని చెప్పారు. ఓ హీరోయిన్ తో కలిసి విదేశాల్లో డ్రగ్స్ తీసుకున్న నేత పేరు కూడా బయటికి వస్తుందని ఆయన కామెంట్ చేశారు. " బెంగళూరుకు వెళ్ళిన మా లీగల్ టీం అక్కడి అధికారులను డ్రగ్స్ కేస్ కు సంబంధించిన వివరాలను అడిగితే... అందులోని ఒక అధి కారి నేరుగా కేసీఆర్ కు సమాచారం అందిం చారు. దీంతో కేసీఆర్ అలర్ట్ అయ్యాడు. ఈ కారణం వల్లే ఫామ్ హౌస్ కేసులో రోహిత్ రెడ్డిని తీసుకెళ్లి, హడావుడిగా స్టేట్మెంట్ రికార్డ్ చేయించారు" అని సంజయ్ వివరించారు. డ్రగ్స్ కేసులో కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం గతం లో రోహిత్ రెడ్డికి నోటీసులు కూడా ఇచ్చింద న్నారు. ఇది బయటికి వస్తే పైలట్ తన మాట వినడని.. ఫామ్ హౌస్ కేసు విషయాలు చెప్పేస్తాడని కేసీఆర్ భయపడుతున్నారని బండి సంజయ్ వెల్లడించారు.

## మాండౌస్ తుఫాన్.. రైతులకు తీవ్ర ఇబ్బందులు

-మొదటి పేజీ తరువాయి

ఇప్పటివరకు కొనుగోలు ప్రారంభం కాలేదు. జిల్లావ్యాప్తంగా 75 వేల ఎకరాల్లో వరి పంటను సాగు చేయగా.. యాభై శాతం వరకూ వరి కోతలు పూర్తయ్యాయని అధికారులు అంచనా వేస్తున్నారు.

**కుప్పల దగ్గరే పడిగాపులు**

కొనుగోలు కేంద్రాలలో ఆరబోసిన ధాన్యం వర్షాలకు తడవకుండా టార్పాలిన్ కవర్లు, పరదాలు కప్పుతున్నారు రైతులు. ఎప్పుడు జల్లులు పడతాయోనని ఇతర పనులకు వెళ్లకుండా కుప్పల దగ్గరే పడిగాపులు కాస్తున్నారు. ధాన్యం కుప్పలపై పరదాలు తీయడం, మబ్బులు వచ్చినపుడు కప్పడం అలవాటుగా మారిందంటున్నారు. వర్షాలకు పొలాల్లో నీరు నిలవడంతో మిగిలిన వరి కోతలు ఆలస్యమయ్యే అవకాశం ఉంది. కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన ధాన్యంలో తేమ అధికంగా ఉందంటూ అధికారులు ఇబ్బందులు పెండుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధాన్యం కొనుగోలు త్వరగా పూర్తి చేస్తే, తమకు ఈ ఇబ్బందులు వచ్చేవి కావంటున్నారు రైతులు. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని త్వరగా కాంటా పెట్టాలని డిమాండ్? చేస్తున్నారు.

## తెలంగాణలో బీఆర్ఎస్ బాధ్యతలు ఎవరికనేది సస్పెన్స్

-మొదటి పేజీ తరువాయి

అని ఆరోపించారు. తనకు దేశంలోని అన్ని రాష్ట్రాలతో సంబంధం ఉందన్నారు. తెలంగాణలో తెలంగాణ జాగృతి ఉంటుందని, మిగతా రాష్ట్రాల్లో భారత్ జాగృతి ఉంటుందని తెలిపారు. ఆంధ్రలో అట్లతద్దె.. మిగతా రాష్ట్రాల్లో అక్కడి పండుగలు, సంస్కృతి సంప్రదాయాల కోసం జాగృతి పనిచేస్తుందన్నారు కవిత. తమకు జాతీయ వాదం ముసుగు అవసరం లేదన్నారు.

**వైఎస్సార్టీపీ, టీడీపీ, బీఎస్పీ .. బీజేపీ విడిచిన బాణాలే**

షర్మిలను తెలంగాణలో ఎవరూ సీరియస్ గా తీసుకోవటంలేదన్నారు కవిత. ఎవరైనా లిమిట్ లో ఉండాలని.. అందుకే షర్మిలా పాల్ అంటున్నారని ఎద్దేవా చేశారు. అందరినీ కలిపి బీజేపీని గద్దె దించటం కోసమే బీఆర్?ఎస్? పెట్టామన్నారు. కాంగ్రెస్ తో కలవాల్సి ఉంటుందా ? లేదా? అనేది పరిస్థితులను బట్టి బీఆర్?ఎస్? పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు కవిత. బీజేపీని వ్యతిరేకించే విషయంలో కేసీఆర్ వెనకడుగు వేయడని.. బరి గీసి కొట్లాడతారని చెప్పారు. బీఆర్ఎస్? తో బీజేపీకి లాభం జరుగుతుందనే వాదన తప్పన్నారు. వైఎస్సార్టీపీ, టీడీపీ, బీఎస్పీ అన్ని పార్టీలు బీజేపీ విడిచిన బాణాలేనన్నారు. ఎంపీ అర్వింద్ ఎక్కడ పోటీచేసినా అక్కడ ఆయన ఓటమి కోసం ప్రచారం చేస్తానని కవిత వ్యాఖ్యానించారు.

## ఆట స్థలం కోసం చెరువును పూడ్చడం సరికాదు

-మొదటి పేజీ తరువాయి

తమ పోరాటానికి మద్దతు ఇవ్వాలని జీవన్ రెడ్డిని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఆయన మెట్ పల్లి ఆర్డీఓను కలిసి మాట్లాడారు. క్రీడా మైదానం పేరిట చెరువును పూడ్చడం సరికాదన్నారు. వెంటనే పనులు నిలిపివేసేలా

ఆదేశాలు జారీ చేయాలని మెట్ పల్లి సబ్ కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు.

## గోవాలో నిందితుడు నవీన్ రెడ్డి అరెస్ట్

-మొదటి పేజీ తరువాయి

పట్టుకునేందుకు పోలీసులు తీవ్ర గాలింపు చేప ట్టారు. అనేక బృందాలతో విస్తృతస్థాయిలో వెదికారు. చివరికి గోవాలోని కాండోలిమ్ బీచ్ వద్ద అతడిని అదుపులోకి తీసుకున్నారు. నవీన్ రెడ్డిని పోలీసులు గోవా నుంచి హైదరాబాద్ తరలిస్తున్నారు. ఈ నెల 9న నవీన్ రెడ్డి పెద్ద సంఖ్యలో తన అనుచరులను వెంటేసుకుని వైశాలి ఇంటిపై దాడి చేసి, అడ్డొచ్చిన ఆమె కుటుంబ సభ్యులను కొట్టి వైశాలిని కిడ్నాప్ చేశాడు. కారులో వైశాలిని కూడా తీవ్రంగా హింసించినట్టు తెలిసింది. వైశాలితో తనకు గతంలో పెళ్లి జరిగిందని నవీన్ రెడ్డి చెప్పినా, అవన్నీ అసత్యాలేనని వైశాలి కొట్టిపారేసింది.

## షర్మిల పాదయాత్రకు గ్రీన్ సిగ్నల్..

-మొదటి పేజీ తరువాయి

నేతలు కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని... పాదయాత్రలకు పోలీసులు అనుమతిని ఎలా నిరాకరిస్తారని ప్రశ్నించింది. తెలంగాణ ఏమైనా తాలిబాన్ రాజ్యమా? అని ప్రశ్నించింది. షర్మిల పాదయాత్రను అనుమతించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ను న్యాయస్థానం ఆదేశించింది. పాదయాత్రకు తాము అనుమతిని ఇచ్చిన తర్వాత పోలీసులు ఎలా నిరాకరిస్తారని ఆగ్రహం వ్యక్తం చేసింది. పాదయాత్రలో రాజకీయపరమైన విమర్శలు మాత్రమే చేయాలని, వ్యక్తిగత విమర్శలు చేయవద్దని షర్మిలకు కోర్టు సూచించింది. పాదయాత్రకు సంబంధించి ఇరువైపు వాదనలు విన్న తర్వాత హైకోర్టు ఈ మేరకు తీర్పును వెలువరించింది. షర్మిల పాదయాత్రకు గ్రీన్ సిగ్నల్ రావడంతో వైఎస్సార్టీపీ శ్రేణుల్లో సంతోషం నెలకొంది. మరోవైపు లోటస్ పాండ్ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. హైకోర్టుకు వెళ్లేందుకు షర్మిల యత్నించారు. ఆమె ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు. ఇంటి చుట్టూ బ్యారికేడ్లను పెట్టి ఆమె బయటకు రాకుండా నిలువరించారు.

## నేడు బీఆర్ఎస్ జాతీయ కార్యాలయం ప్రారంభోత్సవం

-మొదటి పేజీ తరువాయి

ఉందని చెపుతున్నారు. పంజాబ్, హర్యానా, తమిళనాడు, ఒడిశా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన రైతు నేతలు, ప్రముఖ రాజకీయ నాయకులు హాజరుకానున్నారు.

# పేద కుటుంబాలకు బిఎల్ఆర్ ట్రస్ట్ అండ

## బిఎల్ఆర్ ట్రస్ట్ ప్రతినిధి నేమూరి మహేష్ గౌడ్..

**(కుషాయిగూడ/శుభ తెలంగాణ)** ఆపదలో ఉన్న పేద కుటుంబాలను బిఎల్ఆర్ ట్రస్ట్ అన్ని విధాల ఆదుకుంటూ అండగా నిలుస్తుందని ట్రస్ట్ ప్రతినిధి నేమూరి మహేష్ గౌడ్ పేర్కొన్నారు. ప్రమాదంలో గాయపడి కూతురి పెళ్ళి కోసం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న చిన్న చర్లపల్లికి చెందిన సుజాత కృష్ణ యాదవ్ దంపతుల కు అండగా నిలవాలని బిఎల్ఆర్ ట్రస్ట్ చైర్మన్ బండారి లక్ష్మారెడ్డి ఆదేశం మేరకు మంగళవారం సిసిఎస్, చిన్న చెర్లపల్లి వాసులతో కలిసి ట్రస్ట్ ప్రతినిధులు పెళ్లికూతురు యశ్మిత యాదవ్ కు 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నేమూరి మహేష్ గౌడ్ మాట్లాడుతూ చర్లపల్లి పరిసర కాలనీలు, బస్తీలలో నివాసం ఉంటూ అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలను ఆదుకోవడమే కాకుండా విద్యార్థులకు, క్రీడాకారులకు ఆర్థిక సాయం అందజేస్తూ ఆ కుటుంబాలకు తమ ట్రస్టు భరోసాను కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్, బిఎల్ఆర్ ట్రస్ట్ ప్రతినిధులు ఎంపల్లి పద్మా రెడ్డి, చెంచు రెడ్డి, బీరప్ప,



శశాంక్ యాదవ్, కరణ్, లోకాంత్, ప్రణీత్, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

# విఆర్ఏల అరిగోస.. ఆదమరిచిన ప్రభుత్వం

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 23000 మంది విఆర్ఏలు ఉన్నారు ఇందులో 3000 డైరెక్ట్ రిక్రూట్మెంట్ ద్వారా 20000 వారసత్వం ద్వారా నియామకం అయినారు. ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు కొత్త రెవెన్యూ చట్టం తీసుకువస్తూ అసెంబ్లీ సాక్షిగా విఆర్ఏల అందరినీ పే స్కెల్ ఎంప్లాయిస్ గా గుర్తిస్తామని, అర్హులకు పదోన్నతులు కల్పిస్తామని, 55 సంవత్సరాలు నిండిన విఆర్ఏ వారసులకు ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చి 2 సంవత్సరాలు పూర్తి అయ్యి, రాష్ట్ర వ్యాప్తంగా విఆర్ఏలు 80 రోజులు సమ్మె చేసి 40 మంది విఆర్ఏలకు పైగా మరణించారు. ఎన్నికలు సజావుగా సాగాలని ప్రభుత్వం మరియు సంఘ నాయకులు తెలివిగా మునుగోడు ఎన్నికల కోడ్ ఉంది ఎన్నికల కోడ్ ముగియగానే జీవో లు విడుదల చేస్తాము విఆర్ఏలతో సమ్మె విరమింపజేశారు కానీ ప్రస్తుతం వరకు విఆర్ఏల ఏ ఒక్క సమస్య కూడా పరిష్కరించలేదు

**హామీలు మరియు పోరాటాలు**

జికల్వకుంట్ల కవిత ఎమ్మెల్సీ 2016 లో డైరెక్ట్ రిక్రూట్మెంట్ విఆర్ఏలను రెగ్యులరైజ్ చేస్తాము అని హామీ ఇవ్వడం జరిగింది

జి2016 సెప్టెంబర్ లో 3000 మంది డైరెక్ట్ రిక్రూట్మెంట్ విఆర్ఏలు 36 రోజులు సమ్మె చేసారు

జి24 ఫిబ్రవరి 2017 ముఖ్యమంత్రి ప్రగతి భవన్ పిలిపించుకొని డైరెక్ట్ రిక్రూట్మెంట్ విఆర్ఏ లను ఇతర శాఖలకు పంపిస్తూ రెగ్యులరైజ్ చేస్తామని, వారసత్వ విఆర్ఏ లకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని హామీ ఇచ్చారు.

జి2020 సెప్టెంబర్ 9 న ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు కొత్త రెవెన్యూ చట్టం తెస్తూ వీఆర్వో వ్యవస్థ రద్దు చేస్తూ అసెంబ్లీ సాక్షిగా నిండు అసెంబ్లీ లో విఆర్ఏ లను అందరినీ పే స్కెల్ ఎంప్లాయిస్ గా గుర్తిస్తామని, అర్హులకు పదోన్నతులు ఇస్తామని, 55 సంవత్సరాలు నిండిన విఆర్ఏ వారసులకు ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు.

జి2022 మార్చ్ 15 వ తేదీన మళ్ళీ అసెంబ్లీ లో విఆర్ఏ లలో విద్యాధికులు ఉన్నారు అర్హతను బట్టి పదోన్నతులు ఇస్తాము వారి సమస్యలు పరిష్కరిస్తాము అని మరోసారి హామీ ఇచ్చారు

జి2022 ఫిబ్రవరి 22 వ తేదీన ప్రభుత్వం స్పందించక పోవడంతో ఇందిరా పార్క్ వద్ద 15000 విఆర్ఏలతో అతి పెద్ద ధర్నా చేసారు.

జి2022 జులై 20 నుండి 24 వ తేది వరకు నాలుగు రోజు జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు రాష్ట్రం మొత్తం విఆర్ఏలు రిలే నిరాహార దీక్షలు చేసారు

జి2022 జులై 25 నుండి నిరవధిక సమ్మె ప్రారంభించారు దాదాపు రెండు నెలలు వినూత్న నిరసనలు తెలుపుతూ సమ్మె చేసిన తర్వాత

జిసెప్టెంబర్ 13 2022 న 10000 మంది విఆర్ఏలతో అసెంబ్లీ ముట్టడి చేసారు అదే రోజు పోలీసులు చేతులు ఎత్తివేయడంతో కేటీఆర్ విఆర్ఏ నాయకులను పిలిచి స్వతంత్ర భారతదేశ వజ్రోత్సవాలు జరుగుతున్నాయి అవి అయిపోయాక 20 సెప్టెంబర్ 2022 రోజున మీ సమస్యలు అన్ని పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది

జి2022 సెప్టెంబర్ 20 న విఆర్ఏ నాయకులు కేటీఆర్ మరియు చీఫ్ సెక్రటరీ సోమేశ్ కుమార్ ని కలవగా మీ పే స్కెల్ కి సంబంధించి పని జరుగుతుంది కొన్ని రోజుల సమయం పడుతుంది అని దాటవేసారు.

విఆర్ఏ లు అందరూ సమ్మె ఉధృతం చేస్తూ మునుగోడులో నామినేషన్ లు వేయడం మొదలుపెట్టారు దీనితో ప్రభుత్వం స్పందించి

జిఅక్టోబర్ 12 2022 రోజున సీఎస్ సోమేశ్ కుమార్ విఆర్ఏ నాయకులను ట్రెసా ఆధ్వర్యంలో పిలిపించి ఇప్పుడు ఎలక్షన్ కోడ్ ఉంది కోడ్ ముగిసాకా నవంబర్ 7 తర్వాత మీకు సంబంధిన జీవో లు విడుదల చేస్తాము అని హామీ ఇవ్వడం జరిగింది.

సమ్మెలో భాగంగా పే స్కెల్ జాతర, 48 గంటలు నిరవధిక దీక్షలు, బిక్షాటన, పాదయాత్ర, అర్థ నగ్న ప్రదర్శన, వంటావార్పు మొదలైన వినూత్న నిరసనల ద్వారా 80 రోజులు సమ్మె చేసి 40 మంది విఆర్ఏల ప్రాణాలు కోల్పోయి అందరు విఆర్ఏలు అక్టోబర్ 12 తేదీన సమ్మె విరమించడం జరిగింది.

ఇప్పటికీ నవంబర్ 7 2022 దాటి మూడు వారాలు గడిచినా ప్రభుత్వం నుండి కానీ సీఎస్ సోమేశ్ కుమార్ నుండి కానీ ఎటువంటి స్పందన లేదు.

# దారుణ హత్యకు గురైన అశోక్ కుటుంబాన్ని పరామర్శించిన తీన్మార్ మల్లన్న



**టేకులపల్లి:** మండల కేంద్రంలో దారుణ హత్యకు గురైన బిజెపి మండల అధ్యక్షుడు ధారావత్ బాలాజీ కుమారుడు ధారావత్ అశోక్ కుటుంబాన్ని తీన్మార్ మల్లన్న పరామర్శించారు మంగళవారం శాంతినగర్ గ్రామానికి వచ్చి కుటుంబాన్ని పరామర్శించారు ఈ సందర్భంగా వారు కుమారుడు హత్య కేసులో అనేక అనుమానాలు ఉన్నాయని తెలిపారు దీంతో తన లీగల్ టీం వారిని సంప్రదించి తగిన సలహాలు సూచనలు చేశారు స్థానిక పోలీసులు కేసును తప్పుదోవ పట్టిస్తున్నారని పేర్కొన్నారు హంతకుడి సోదరి మృతుని వలసకు సోదరి అవుతుంది. కానీ వారి ఇరువురి కి పోలీసులు విచారణలో ప్రేమా వ్యవహారం అంటగట్టారని సోదరి పోలీసుల కు ప్రశ్నించిన ఫోన్ సంభాషణ వినిపించారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్తానని కేసును నిష్పక్షపాతంగా దర్యాప్తు చేసేలా కృషి చేస్తానని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు

# ఐఎఫ్ఎస్ బద్దుల సింధు యాదవ్ కి అభినందలు

● తెలంగాణ రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



**ఎల్బీనగర్ :** ఇటీవలే ఉత్తర్ ప్రదేశ్ డెహ్రాడూన్ లో ఐఎఫ్ఎస్ శిక్షణ పూర్తి చేసుకొని ఢిల్లీ లో ప్రధానమంత్రి కేంద్ర కార్యాలయంలో అసిస్టెంట్ సెక్రటరీగా పదవీ బాధ్యతలు స్వీకరించ బోతున్న గడ్డిఅన్నారం ఎక్స్ కౌన్సిలర్ బద్దుల వెంకటేష్ యాదవ్ కూతురు బద్దుల సింధు యాదవ్ మంగళవారం రోజున మర్యాద పూర్వకంగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ వారి నివాసంలో కలిశారు ఈ సందర్బంగా మంత్రి , సింధు యాదవ్ ని శాలువాతో సన్మానించి అభినందిచారు. ఈ కార్యక్రమంలో చైతన్యపురి మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్ రెడ్డి , మాజీ కౌన్సిలర్లు వెంకటేష్ యాదవ్ , తులసి దాస్, పవన్ శశి, తదితరులు పాల్గొన్నారు.

# ఆ రోజు తెలంగాణ కోసం, నేడు పదోన్నతి కోసం



కాకతీయ విశ్వవిద్యాలయంలో 2 సంవత్సరాలు చదువులు పక్కకు పెట్టి తెలంగాణ కోసం పోరాటం చేసిన, ఈ రోజు మళ్లీ కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఉద్యోగ భద్రత కోసం పోరాటం చేయడానికి సిద్దం అయ్యాము, ఆ రోజు తెలంగాణ వచ్చే వరకు ఉద్యమం ఆపలేదు, ఈ రోజు పదోన్నతి సాధించే వరకు ఉద్యమం ఆపేది లేదు

కర్ణకంటి రాజేష్

వరంగల్ జిల్లా జేఏసి కో కన్వీనర్

# బొమ్మనపల్లి నూతన ఏఈగా బీపీ కన్నయ్య

**టేకులపల్లి:** మండలంలోని బొమ్మనపల్లి ఏఈగా కన్నయ్య బాధ్యతలు స్వీకరించారు ఏ డి ఈ ఆపరేషన్ లక్ష్మీదేవి పల్లి జాయినింగ్ రిపోర్ట్ అందించారు ఏ డి ఈ ప్రభాకర్ ఏఈ విధులలో తీసుకున్నారు ఈ కార్యక్రమంలో ఏఈ టేకులపల్లి హెచ్ దేవా సిబ్బంది పాల్గొన్నారు

# ప్రాణాలు తీస్తున్న రక్తప్రసరణ వ్యాధులు.. బీపీ, షుగర్, గుండెపోటు, కిడ్నీ వ్యాధుల దాడి

అనారోగ్యంతో సంభవిస్తున్న మరణాల్లో దాదాపు 60శాతం మేర గుండె, మెదడు, తదితర రక్తప్రసరణ వ్యాధుల కారణంగా నే నమోదవుతున్నాయని వైద్య, ఆరోగ్యశాఖ పరిశీలనలో తేలింది. కొద్ది రోజులుగా తెలంగాణ వ్యాప్తంగా అసంక్రమిత (ఎన్‌సీడీ) వ్యాధుల ప్రభావంపై ఆశాలు, ఏఎన్ఎంలతోపాటు ప్రత్యేక వైద్య బృందాలు ఇంటింటికీ తిరిగి వివరాలు సేకరించాయి. ఆ వివరాలతో కూడిన నివేదికను రాష్ట్ర ప్రజారోగ్యశాఖ వైద్య, ఆరోగ్యశాఖకు సమర్పించింది. నివేదికలో విస్తు గొలిపే విషయాలు బహిర్గతమయ్యాయి. తెలంగాణ ప్రజలను వేధిస్తున్న రక్తప్రసరణ వ్యాధుల్లో సింహభాగం షుగర్, బీపీ, అధిక రక్తపోటు ఉన్నాయి. బీపీ, షుగర్ వ్యాధులు పంజా విసురుతున్నా ఆ వ్యాధుల నియంత్రణ, తీసుకోవాల్సిన చికిత్స, నియంత్రణకు అనుసరించాల్సిన ఆహారపు అలవాట్లపై ఇప్పటికీ 70శాతం రోగులకు అవగాహన లేదని వైద్య, ఆరోగ్యశాఖ తేల్చింది. బీపీ, షుగర్ మదిరి ఆ దుష్పరిణామం కిడ్నీల వైఫల్యం , క్యాన్సర్ , గుండెపోటు వంటి దీర్ఘకాలిక వ్యాధులకు దారితీస్తోంది.

# బీహెచ్ఈఎల్ డిపోను తరలిస్తే ఊరుకునేది లేదు.

**రాష్ట్ర బిజెపి మాజీ మహిళా ప్రధాన కార్యదర్శి గోదావరి అంజిరెడ్డి**



రామచంద్రాపురం పట్టణంలో బిహెచ్ఇఎల్ టిఎస్ఆర్టిసి డిపో నో తరలించవద్దని డిపో వద్ద భారతీయ జనతా పార్టీ సంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో ధర్నాను నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బిజెపి మాజీ మహిళా ప్రధాన కార్యదర్శి గోదావరి అంజి రెడ్డిమాట్లాడుతూ బీహెచ్ఈఎల్ పరిశ్రమ సౌజన్యంతో 1988 అక్టోబరులో రామచంద్రాపురంలో భెల్ ఆర్టీసీ డిపో ప్రారంభించారు బిహెచ్ఇఎల్ యాజమాన్యం ఈ డిపోకు ఆ సంధర్భంలో 8 ఎకరాల భూమి కేటాయించింది. ఈ స్థలంలోని మూడు ఎకరాలలో ఆర్టీసీ యాజమాన్యం గ్యారేజీ , ఎర్నింగ్ విభాగాలను నిర్మించింది. మిగిలిన 5 ఎకరాల లోను నేటి వరకు ఎలాంటి నిర్మాణాలు చేపట్టలేదు. ఖాళీగానే వుంది. జంటనగరాల లోని అన్ని డిపోలకంటే భెల్ డిపో నే అన్ని పారా మీటర్లలోను అగ్రభాగాన వుంది . ఈ డిపో నుండి ప్రతి రోజు వంద షెడ్యూల్స్ 45 వేల కిలో మీటర్ల పరిధిలో రవాణా సేవలు అందిస్తోంది. ఇందులో 30 దూర ప్రాంతపు సర్వీసులైతే , 70 సిటీ మరియు మఫిసిల్ సర్వీసులున్నాయి. ఇక్కడ 750 మంది కార్మికులు పనిచేస్తున్నారు. ఈ డిపో ప్రతి రోజు 16 లక్షల రూపాయల రెవెన్యూ ను ఆర్టీసీకి జమచేస్తుంది. పటాన్ చెర్వు నియోజకవర్గంలో వున్న ఏకైక ఆర్టీసీ డిపో ఇది. ఇది పూర్తిగా పారిశ్రామిక ప్రాంతం. బీహెచ్ఈఎల్ తో పాటు , ఇస్నాపూర్, పాశమైలారం లలో వందల కొద్దీ చిన్న, మధ్య తరగతి పరిశ్రమలు ఈ ప్రాంతంలో నెలకొనివున్నాయి. వీటికి తోడు షుమారు 25 ఇంజినీరింగ్ కాలేజీలు పటాన్ చెర్వు పరిసర ప్రాంతాలలో ఏర్పాటై వున్నాయి. పటాన్ చెర్వు పరిసర ప్రాంతాలలోని సుమారు 30 గ్రామాల ప్రజలకు వ్యవసాయ, వాణిజ్య, వ్యాపార అవసరాలకు పటాన్ చెర్వే అతిపెద్ద ట్రాన్స్‌పోర్టు కారిడార్ గా వుంది. గత 34 సంవత్సరాలుగా ఈ ప్రాంతపు ప్రజల రవాణా అవసరాలను భెల్ డిపోనే నెరవేర్చుతుంది. ఈ పేగు బంధాన్ని ఆర్టీసీ యాజమాన్యం తెగనరికే పనిలో నిమగ్నమైంది. ఈ డిపోను రంగారెడ్డి రీజీ యన్ లో కలిపి, ఇక్కడ నుండి ఆపరేట్ చేస్తున్న ఆర్డనర్రీ ,మఫిసిల్ సర్వీసులను ఇతర డిపోలకు బదిలీ చేస్తున్నారు. ఈ అప్రజాస్వామిక , ప్రజా వ్యతిరేక చర్యలతో ఈ ప్రాంతపు ప్రజల రవాణా ప్రయోజనాలకు తీవ్రమైన అవరోధం ఏర్పడుతుంది. అదేవిధంగా ఉమ్మడి మెదక్ జిల్లా స్థానికంగా ఉద్యోగాలు కోల్పోయే అవకాశం ఉంది. ఈ చర్యల వలన ముఖ్యంగా కార్మికులు, మహిళలు, మధ్య తరగతి ప్రజలకు ప్రయాణం అందని ద్రాక్షగామారే ప్రమాదముంది. ఎట్టి పరిస్తితుల్లో డిపొను బదిలీ చేస్తె ఊరుకునేది లేదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో లిరాష్ట్ర బిజెపి నాయకులు అంజిరెడ్డి గిద్దరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి మహేందర్ జిల్లా మహిళా అధ్యక్షురాలు మాధురి, జిల్లా కార్యదర్శి బైండ్ల కుమార్,జిల్లా నాయకురాలు సుజాత, అనూష, ఓబీసీ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు కిష్టాన్న, గుమ్మడిదల మండల అధ్యక్షుడు యాదగిరి జిన్నారం మండల్ అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్, భారతి నగర్ డివిజన్ అధ్యక్షులు మన్నె శ్రీకాంత్, భారతి నగర్ డివిజన్ మహిళా అధ్యక్షురాలు శిరీష, భారతీ నగర్ డివిజన్ మాజీ అధ్యక్షుడు నందా రెడ్డి,రాములు,అమీన్పూర్ మున్సిపల్ అధ్యక్షులు ఆగారెడ్డి, బిజెవైయం నాయకులు ప్రవీణ్ యాదవ్, బిజెపి నాయకులు మల్లేష్, లక్ష్మణ్, కటిక శ్రీను, లక్ష్మణ్ గౌడ్, బసమ్మ, మధు బలరాం, ఊరెళ్ళ మహేష్, వంశీ శ్రీధర్, పెంటా రెడ్డి నారాయణ రాజు భూపాల్ రెడ్డి రమేష్ గుప్తా, వెంకటేష్, వీరారెడ్డి, వెంకటరెడ్డి, కానుకుంట ఉపసర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, పటాన్చెరువు మండల్ ప్రధాన కార్యదర్శి వీరేశం, రామ్ రెడ్డి, మరియు సాయి నగర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

# తెరాస పార్టీలోకి భారీగా చేరిన కాంగ్రెస్ నాయకులు



ఈరోజు అడ్డగూడూర్ మండల పరిధి (డి) రేపాక గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ తుంగతుర్తి నియోజకవర్గ ఉపాధ్యక్షుడు సూరారం నవీన్ కుమార్ వారితోపాటు కాంగ్రెస్ పార్టీకీ చెందిన సుమారు 50 కుటుంబాల నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై నేడు హైదరాబాదులోని తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత డాక్టర్ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ గారి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలోకి చేరడం జరిగింది.

ఈకార్యక్రమంలో తెరాస మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, జెడ్పీటీసీ శ్రీరాముల జ్యోతి అయోధ్య, చిప్పలపల్లి మహేంద్రనాథ్ మాజీ మార్కెట్ చైర్మన్, వైస్ ఎంపీపీ దైద పురుషోత్తం రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ కంచర్ల చలపతి రెడ్డి, తెరాస నాయకులు చౌగోని సత్యం గౌడ్, మేకల జగన్, గ్రామశాఖ అధ్యక్షుడు కన్న వీర స్వామి, మాజీ సర్పంచ్ సూరారం ఎల్లమ్మ బిక్షం, తెరాసా నాయకులు, కుకూనురు వెంకట్ రెడ్డి, ఎల్లంల వీర స్వామి, హన్మకొండ ఆనంద్, చిప్పలపెల్లి అంజయ్య, చిప్పలపెల్లి సైదులు, సూరారం రాజు, బైరు లింగయ్య, గుండా శివ కుమార్, బొల్లెద్ల రవి, సూరారం యాదగిరి, అలకుంట్ల లింగయ్య, బందెల కిష్టయ్య మరియు బందెల చిన్న కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# తల సేమియా బాధితులను వికలాంగులుగా గుర్తించి, వారికి వికలాంగుల పెన్షన్ అందించారు

తెలంగాణ రాష్ట్రం లో ఉన్నా తలసేమియా బాదితులనూ వెంటనే సదరం క్యాంపు ల ద్వారా గుర్తించి వారికి, సరైన ఉచిత చికిత్స సదుపాయాలు కల్పించాలని ,ఉచితంగా మందులు పంపిణీ చేయాలని దీర్ఘకాలికంగా తల సేమియా తో బాధపడుతున్న బాధితులను వికలాంగులగా గుర్తించి వారికి వికలాంగుల పింఛన్లు అమలు చెయ్యాలని, యూత్ ఫర్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ డాక్టర్ గణపురం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో తల సేమియా బాధితుల పేరెంట్స్ కమిటీ మరియు రాష్ట్ర నాయకులు గుజునూరి ప్రసాద్ బానోత్ నరేష్ ,గుగులోతు మోతీరం తదితరులు ఈ రోజు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు కీ మెమోరండం సమర్పించి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## రేవంత్ రెడ్డి ని అవమానించిన కేంద్ర ఆర్థిక మంత్రి వెంటనే బహిరంగ క్షమాపణలు చెప్పాలి.

● కాంగ్రెస్ తొర్రూరు పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్.



టిపిసిసి అధ్యక్షులు మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు రేవంత్ రెడ్డిని అవమానించిన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ వెంటనే బహిరంగ క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ తొర్రూరు పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ డిమాండ్ చేశారు. బుధవారం తొర్రూరు పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సోమరాజశేఖర్ మాట్లాడుతూ టీపీసీసీ అధ్యక్షులు మల్కాజ్ గిరి పార్లమెంటు సభ్యులు (ఎంపీ) రేవంత్ రెడ్డి హిందీలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేస్తున్న మోసాలను పార్లమెంట్ సాక్షిగా ప్రశ్నిస్తూ నేడు రూపాయి విలువ తగ్గడానికి కారకులు మోదీ అని 1947 సంవత్సరం నుంచి 2014 వరకు దేశ అభివృద్ధి కోసం 55 లక్షల కోట్ల రూపాయలు అంతకుముందు ఎన్నికైన ప్రధానులు అందరూ అప్పులు చేస్తే మోదీ ప్రధాని అయిన 8 ఏళ్ళలో 80 లక్షల కోట్ల పైగా అప్పులు చేసి దేశాన్ని కార్పోరేట్ పెట్టుబడిదారులకు దారాదత్తం చేస్తున్నారని ప్రశ్నింస్తుండగా తెలంగాణ రాష్ట్రం నుండి వచ్చిన రేవంత్ రెడ్డికి హిందీ సరిగా మాట్లాడటం రాదని నేను కూడా ఆయన మాట్లాడే హిందీ లోనే సమాధానం చెబుతానని అవమానకరంగా మాట్లాడిన కేంద్ర మంత్రి నిర్మల్ సీతారామన్ వెంటనే బహిరంగ క్షమాపణలు చెప్పకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు. 100 ఏళ్ళకు పైగా చరిత్ర కలిగిన ఒక జాతీయ పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న రేవంత్ రెడ్డి ని అవమానించడం అంటే యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజానీకాన్ని తెలుగువాళ్ళు అందరిని అవమానించినట్లుగా భావించాల్సి వస్తుందని దేశ భాష లందు తెలుగు లెస్స తెలుగు వారి ఆత్మగౌరవం దెబ్బ తినేలా అధికారం ఉందనే అహంకారంతో మాట్లాడిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నోరు అదుపులో పెట్టుకుంటే మంచిదని ప్రత్యక్ష ఎన్నికలలో వార్డు మెంబర్ గా గెలవలేని ఈవిడ... దేశంలోనే అతిపెద్ద పార్లమెంట్ నియోజకవర్గం మల్కాజ్ గిరి నుండి ఎంపీగా గెలిచిన వ్యక్తి రేవంత్ రెడ్డి అనే విషయాన్ని మరిచిపోయి నిర్మలా సీతారామన్ మాట్లాతున్నారని వారి భాషను ఈ రాష్ట్రం మీద ఈ ప్రాంత బిడ్డల మీద కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ద్వేషం చిమ్ముతుందని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న రేవంత్ రెడ్డి ని 4కోట్ల మంది తెలంగాణ ప్రజల మీద విద్వేషం చిమ్ముతుందని... ఈ ప్రాంత బిడ్డ రేవంత్ రెడ్డి మాట్లాడే భాష నచ్చదు కానీ ఈ ప్రాంత బిడ్డల ఓట్లు అధికారం మాత్రం కావాలని ప్రచారం చేసే బిజెపి నాయకులు ఇంకా ఏ మొఖం పెట్టుకుని బిజెపికి ఓటు వేయాలని సిగ్గు లేకుండా అడుగుతారని నిర్మలా సీతారామన్ తో పార్లమెంట్ సాక్షిగా యావత్ తెలంగాణ సమాజానికి టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డికి భేషతరతుగా క్షమాపణలు చెప్పించాలని డిమాండ్ చేశారు.

## గోదావరి వరద ముంపు బాధితుల డిమాండ్లు పరిష్కరించాలి

● వరద బాధితుల పోరాటానికి సంఘీభావం తెలిపిన సేవాలాల్ సేన, ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర నాయకులు రాంబాబునాయక్, బాబూలాల్ పవార్

గోదావరి వరద బాధితులకు మెరక ప్రాంతంలో ఇంటి స్థలాలు కేటాయించి, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గోదావరి వరద బాధితుల పోరాట కమిటీ, సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో జరుగుతున్న ఆందోళన 121 రోజులకు చేరుకుంది.

మంగళవారం మండల పరిధిలోని రామాపురం సమీపంలో వరద బాధితుల శిబిరాన్ని సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు నాయక్, ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర నాయకులు బాబూలాల్ పవార్, సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు హరి నాయక్ తదితరులు వరద బాధితుల శిబిరాన్ని సందర్శించి సంఘీభావం, సంపూర్ణ మద్దతును ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి మోరా రవి అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశంలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ వరదల సమయంలో వరద బాధితులకు మేరక ప్రాంతంలో స్థలాలు సేకరించి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. నాలుగు నెలలుగా వరద బాధితులు ఆందోళన చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం ఏమిటని ప్రశ్నించారు. వరద బాధితుల్లో వృద్ధులు మహిళలు గర్భిణీలు పసి పిల్లల తల్లులు చలికి గజగజ వణుకుతూ జ్వరాల బారిన పడి, పాములు, తేళ్లు, విష సర్పాల మధ్య , దిన దినం ఒక గండంగా, అనేక కష్టాలు ఎదుర్కొంటూ ఆందోళన చేస్తున్న దృశ్యం చూస్తే హృదయం చలిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని వీడి ఫారెస్టు లో కలిపిన 437 సర్వేనెంబర్ ప్రభుత్వ భూమిలో వరద బాధితులకు నివాస స్థలాలు కేటాయించి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యకు శాశ్వత పరిష్కారం చూపకుంటే వరద బాధితుల తరపున అందరినీ కలుపుకొని ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి మోరా రవి, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు కుంజా కృష్ణ, బండ్ల వెంకటేశ్వర్లు, పావురాల లాలయ్య , ఐ ఎఫ్ టి యు మణుగూరు ఏరియా కమిటీ అధ్యక్షులు మలికంటి రాము, వరద బాధితుల పోరాట కమిటీ నాయకులు ఆర్ లక్ష్మి, వి జ్యోతి, మమత, సాయి, ముంతాజ్, రమాదేవి, కవిత, వసంత, జీనత్, రఫీ, మంగీలాల్, వరద బాధితులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

● అమ్మాపురం సర్పంచ్ కడెం యాకయ్య



గ్రామీణ ప్రాంతాలలో ఉచితంగా చేపడుతున్న వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని అమ్మాపూరం సర్పంచ్ కడెం యాకయ్య అన్నారు. మండలంలోని అమ్మాపురం గ్రామంలో బేడ బుడగ జంగం కొత్త పంచాయతీ గడ్డ వద్ద మెడికేర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో బిబిజె హిందు సేవా సమితి సహకారంతో మంగళవారం ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఎండి జనరల్ ఫిజీషియన్ డాక్టర్ చేతన్ రెడ్డి, డాక్టర్ శివ లు బిపి, షుగర్, హార్ట్ బీట్,పల్స్ రీడింగ్ పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ యాకయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో మెడికేర్ హాస్పిటల్ నిర్వాహకులు ఉచితంగా వైద్య శిబిరాలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. గ్రామస్తులు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెడికేర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ నరుకుటి రాము,రాజేష్,కిరణ్, హాస్పిటల్ బృందం కవిత,రాము, శృతి, సుమతి, హిందూ సేవా సమితి అధ్యక్షుడు సిరిపాటి వెంకటేష్,ఉపాధ్యక్షుడు కిన్నెర శివాజీ, ప్రధాన కార్యదర్శి సిరిపాటి విశాల్, ఉప కార్యదర్శి తూర్పాటి భరత్, కోశాధికారులు పస్తం రాజు, గంధం మహేందర్,కళ్యాణి శ్రీనివాసులు,కిన్నెర రాజ్ కుమార్, సభ్యులు ఇస్లాంపూర్ యాకయ్య, కళ్యాణి సైదులు,పస్తం రామ్మూర్తి, కర్రె జ్ఞానేశ్వర్,కడెం శ్రీనివాస్,పస్తం శ్రీనివాస్,గంధం అశోక్, కిన్నెర అశోక్, కిన్నెర గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# పిట్లం డివిజన్ గా బాన్సువాడను జిల్లాగా ఏర్పాటు చేయాలి.

కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని, అంబేద్కర్ చౌరస్తాలో, ర్యాలీగా వెళ్లి మంగళవారం నాడు పిట్లం మండలాన్ని డివిజన్ గా బాన్సువాడ ను జిల్లా కేంద్రంగా, ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, జుక్కల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే సౌదాగర్ గంగారం మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో జుక్కల్ నియోజకవర్గం వెనుకబడిన ప్రాంతమని జుక్కల్ ప్రాంత ప్రజలు ఇక్కడి ప్రజలకు కామారెడ్డి జిల్లా ఏర్పడిన తర్వాత జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే రెండు నుండి మూడు గంటల సమయం పడుతుందని ఏదైనా సమస్యలు తెలపడానికి కలెక్టరేట్ వెళ్లే లోపు అధికారులు వెళ్లిపోవడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కాసుల బాలరాజు మాట్లాడుతూ బాన్సువాడ ను జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేస్తే జుక్కల్ నియోజకవర్గం ఎంతో సదుపాయం ఉంటుందని అన్ని రకాలుగా ఇక్కడి ప్రజలకు మేలు జరుగుతుందని వారు అన్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో జుక్కల్ నియోజకవర్గ ప్రాంతానికి బాన్సువాడ కు అన్యాయం జరిగిందని ఇకనైనా స్పందించి ప్రభుత్వం వెంటనే బాన్సువాడను జిల్లా కేంద్రంగా ప్రకటన చేయాలనీ డిమాండ్ చేశారు. అనంతరం పిట్లం మండల తహసిల్దార్ రామ్మోహన్రావుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జంబీగే హనుమాన్లు, మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి, మరియు రామ్ రెడ్డి, సూరత్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, గంగారాం, బిజెపి పార్టీ నాయకులు అశోక్ రాజ్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## పేద వృద్ధులకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అండ.

డాక్టర్ కే రాజేందర్ రెడ్డి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పాటర్న్ సభ్యులు మహబూబాబాద్ శాఖ.



ఈరోజు తొర్రూరులో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మహబూబాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో పేద వృద్ధులకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ వారు పంపిన బ్లాంకెట్ ల ను 30 మంది పేద వృద్ధులకు లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు భవనంలో పంపిణీ చేయడం జరిగింది .ఈ కార్యక్రమానికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మహబూబాబాద్ పాలకమండలి సభ్యులు తమ్మరవిశ్వేశ్వరరావు అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ కే రాజేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మహబూబాబాద్ శాఖ ఈరోజు పేద వృద్ధులకు చలికాలాన్ని దృష్టిలో పెట్టుకుని బ్లాంకెట్స్ ను పంపిణీ చేయడం జరిగిందని చెప్పారు. అదేవిధంగా అవసరార్థులకి వారి యొక్క అవసరాలను తీర్చడంలో ముందు ఉంటుందని,అదేవిధంగా రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసి ,రక్తాన్ని సేకరించి, ఎవరైతే పేద వాళ్ళకి అవసరం ఉంటుందో, వాళ్ళకి ఉచితంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా ఇవ్వబడుతుందన్నారు .కాబట్టి ఇటువంటి కార్యక్రమాలను ప్రజలు ఆదరించి ,ఇండియన్ రెడ్ క్రాససొసైటీకి అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు తమ్మర లక్ష్మీనరసింహారావు ,రేగూరి వెంకన్న, తాళ్ల పెల్లి రవి తదితరులు పాల్గొన్నారు.


## తొర్రూరు యతిరాజారావు పార్కు వాకర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



ప్రతి ఒక్కరూ వ్యాయామం తోనే ఆరోగ్యంగా ఉంటారని, మనిషి ఎంతదనం సాంపాదించిన ఆరోగ్యాంగా లేకపోతే అంతా శూన్యమని, ఇప్పుడు ఉన్న అనారోగ్యకరమైన జీవితంలో వ్యాయామం తప్పనిసరిగా భావించి మేల్కోవాలని తెలియజేస్తూ నేడు మహబాద్ జిల్లా తొర్రూరు డివిజన్ కేంద్రంలోని తొర్రూరు యతిరాజారావు పార్కు వాకర్స్ అసోసియేషన్ నూతన కమిటీని వేసుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షులుగా వింజమూరి సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా రాయిశెట్టి వెంకన్న, కోశాధికారిగా ఎక్కటి నాగిరెడ్డి, ఉపాధ్యక్షులుగా విరమల్ల నరేందర్, మోడం సోమనర్సయ్య, మహమ్మద్ జలీల్, శౌంటిరెడ్డి భాస్కర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీలుగా డా. బోడ బాలాజీ, ముద్దసాని సురేష్, చలువాది సత్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా సోమ మద్దిరాములు, కర్లపాటి రాజు, జలగం వెంకన్న, మహమ్మద్ అమీర్, కార్యవర్గ సభ్యులుగా పైండ్ల సోమలక్ష్మి, సలీమ్, అశోక్, భూక్య రజని, షేక్ సేభానా, కే. శ్రీధర్ రాజు, గౌరవ సలహాదారులుగా పెరటి యాకుబ్ రెడ్డి, పెదగాని సోమయ్య, వల్లపు మహేష్ న్యాయవాది తదితరులు ఉన్నారు.

## సరూర్ నగర్ లో ఈవెంట్స్.. అభ్యర్థులు జాగ్రత్త వహించండి

### రాచకొండ సిపి మహేష్ భగవత్



**ఎల్బీనగర్ :** పోలీస్ ఈవెంట్స్కు హాజరవుతున్న అభ్యర్థులు తప్పనిసరిగా జాగ్రత్త వహించాలని రాచకొండ సిపి మహేష్ భగవత్ సూచించారు.మంగళవారం రోజున సరూర్ నగర్ స్టేడియంలో ఫిజికల్ ఎఫిషియెన్సీ టెస్ట్ లను పరిశీలించిన ఆయన అభ్యర్థులకు, అధికారులకు పలు సూచనలు చేశారు. అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. నిన్న వర్షం కారణంగా ఈ స్టేడియంలో పలువురు అభ్యర్థుల ఈవెంట్స్ జనవరి 4 కు వాయిదా పడ్డ సంగతి తెలిసిందే. ఈ సందర్భంలో డిసిపి సన్ప్రీత్ సింగ్ ఐపిఎస్, ఎసిపి శ్రీధర్ రెడ్డి,అడిషనల్ డిసిపి షమీర్ సిఎఆర్ అంబర్పేట, రాచకొండ అధికారులు పాల్గొన్నారు.

## 13వ డివిజన్ ను సందర్శించిన నేపాల్ మేయర్ ల బృందం



**వరంగల్ :**వరంగల్ నగరంలో నిర్వహించబడుతున్న వివిధ సానిటేషన్ సంబంధిత అంశాలను అధ్యయనం చేయడాని ఈ రోజున 13-12-2022 వరంగల్ నగరానికి విచ్చేసిన నేపాల్ దేశానికి చెందిన మునిసిపల్ మేయర్ లు డిప్యుటీ మేయర్ లు స్థానిక కార్పొరేటర్ "సురేష్ కుమార్ జోషి" గారి తో కలిసి 13వ డివిజన్ లోని ఎంహెచ్ నగర్ లో జరిగిన అభివృద్ధి పనులు %జజ% డ్రైనేజీ, %జజ% రోడ్లు, వ్యక్తగత మరుగుదోడ్లు, వీధి లైట్లు, భగీరథ మంచినీరు, చిట్టీ పార్క్ మరియు వివిధలి లిఅభివృద్ధి పనులను వారికి వివరించినారు. స్లమ్ ఏరియా అభివృద్ధిని చూసిన నేపాల్ మేయర్ లు "సురేష్ కుమార్ జోషి,ని అభినందించారు.

ఈ సందర్భంగా వరంగల్ నగరానికి విచ్చేసిన మేయర్ లు మరియు డిప్యూటీ మేయర్ అధికారుల బృందం లినేపాల్ లో ఉన్న స్లమ్ ఏరియాలలో ఇక్కడి లాగే అభివృద్ధి చేయాలని అధికారులకు సూచించారు.ఎంహెచ్ నగర్ కు నేపాల్ అధికారులతో పాటు వరంగల్ మున్సిపల్ అధికారులు మరియు సిబ్బంది సందర్శించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ లోని బీఆర్ఎస్ పార్టీ డివిజన్ ముఖ్య నాయకులు మహిళలు స్థానిక పెద్దలు పాల్గొన్నారు

## ప్రపంచ రికార్డుల హోల్డర్ గా ప్రతిభ



తెలంగాణ లోని కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రానికి చెందిన ప్రతిభ తక్కడపల్లి ఇటీవల నవంబర్ నెలలో రెండు వేర్వేరు దేశాల్లో జరిగిన రెండు వేర్వ రు ప్రపంచ స్థాయి క్రీడల్లో టర్కీ మరియు ఇంగ్లాండ్ ల యందు భారత దేశం తరపున ప్రాతినిధ్యం వహించి వరుసగా పతకాలు సాధించినందుకు మన గౌరవ క్రీడా శాఖ మంత్రి 'వి.శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ,"ఒక్క క్రీడలో పతకం సాధించడమే ఎంతో కష్టతరం,అలాంటిది రెండు వేర్వేరు క్రీడల్లో సత్తా చాటి పతకాలు సాధించడం దేశానికి గర్వకారణమని ప్రశంసిస్తూ 'ప్రతిభ ను' ఘనంగా సన్మానించారు. ఇంకా మునుముందు పాల్గొన బోయే పోటీల కు తెలంగాణ ప్రభుత్వం తరఫున తప్పకుండా పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తుందని వారు అన్నారు.

## అబ్దుల్లాపూర్ మెట్ తహశీల్దార్ అనిత రెడ్డి కి హైకోర్టు నోటీసులు



**ఇబ్రహీంపట్నం :** అబ్దుల్లాపూర్ మెట్ మండలం, ఇనాంగూడ గ్రామ పంచాయతీ పరిధి సర్వే నంబర్ 44,45 లో దేవి తాను మొదటి లేఅవుట్లో కొనుగోలు చేసిన ప్లాట్లో (ఫస్ట్ డాక్యుమెంట్) ఇంటి నిర్మాణం చేసుకోగా అక్రమ నిర్మాణం అని పోలీసుల సహకారంతో ఈ నెల 4వ తేదీన కూల్చి వేయించారు అన్ని అనుమతులు ఉన్నప్పటికీ తమ ఇంటిని అక్రమ నిర్మాణమని కూల్చివేశారు బాధితురాలు దేవి, తన తండ్రి డా, ఆంజనేయులు హైకోర్టును ఆశ్రయించగా విచారణకు స్వీకరించిన కోర్టు ఈ రోజు తహశీల్దార్ అనితా రెడ్డి, ఎంపీడీవో మమతా బాయి, ఎంపీవో వినోద, ఇన్స్పెక్టర్ వాసం స్వామి, (పోలీసులకు) నోటీసులు జారీ చేశారు

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com